# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**గురు వారం, ఫిబ్రవరి 16, 2012**

**పదహారవ సమావేశము, సంపుటము I, న ంబరు. 3**

**ఖరనామ సం. మాఘ బ . 9**

**THURSDAY, THE 16TH FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I, NO.3**

**27TH MAGH, 1933 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామనరసింహం

| | | |
|---|---|---|
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## గురు వారం, ఫిబ్రవరి 16, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. సభాసమక్షంలో ఉంచిన పత్రం.

3. పిటీషన్స్.

4. అనధికార తీర్మానం.

5. సాధారణ చర్చ.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2012, ఫిబ్రవరి 16వ తేది, గురువారం

## పదహారవ సమావేశపు నాలుగవ రోజు

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

MR.CHAIRMAN: Now, Question Hour. All the five Adjournment Motions have been disallowed.

MR. CHAIRMAN: The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding dismissal of the Minister for Excise and other Ministers for their involvement in Liquor scam has been disallowed.

The second adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding the need to discuss about the works taken up by contractors by violating the rules and guidelines especially in Dalit, S.C. & S.T. Villages under Rural Employment Scheme has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about the problems of Employees working in Society for elimination of rural poverty has been disallowed.

The fourth adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu and others regarding the need to discuss about the problems being faced by the candidates appearing for DSC, 2012 Due to Condition of TET etc., has also been disallowed.

The fifth and the last adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding the need to adopt a resolution in the Council to introduce a Bill in Parliament of Separate Telangana State has also been disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మెన్షన్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: I am not allowing Mention also.

(టీఆర్ఎస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు “తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శాసన మండలిలో వెంటనే తీర్మానం చేయాలి” అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు.)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. చర్చకు అనుమతించండి.

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ, నిన్న కూడా ఇదే కోరారు కదా. రోజూ ఇలాగే కోరితే బాగుండదు. షరా మామూలేనా?

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఇది వేరే సబ్జెక్ట్‌కు సంబంధించింది.

MR.CHAIRMAN: The matter was already disallowed. It cannot be raised on the same issue in the same session.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, మేము ఇచ్చిన తీర్మానం మీద రెండే రెండు నిమిషాలు సబ్మిట్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః  మా సబ్జెక్ట్ వేరు కాబట్టి రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి.

(ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానంపై చర్చించాలంటూ పట్టుబట్టసాగారు.)

MR.CHAIRMAN: House is used this way!

(ప్రతిపక్షాలు ప్రతి రోజూ సభా సమయాన్ని వృథా చేస్తున్నారని, క్వశ్చన్ అవర్‌ను జరగనివ్వాలని అధికార పార్టీ సభ్యులు శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి, శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల తదితరులు తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు.)

(అంతరాయం)

SRI R. REDDAPPA REDDY: Sir, if they are not interested, they can walkout.

(Slogans from Treasury Bench) “We want question hour” “We want Question Hour” “We want Question Hour”…….

(Slogans from T.R.S. Party Members) “Jai Telangana” “Jai Telangana” “Jai Telangana”…….)

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, మల్లుల లక్ష్మీనారాయణ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితరులు  మద్యం స్కామ్‌లో ముద్దాయిలను వెంటనే  బర్తరఫ్ చేయాలి, ఎక్సైజ్ మినిష్టర్ వెంటనే రాజీనామా చేయాలంటూ  నినాదాలివ్వసాగారు.)

శ్రీ వట్టి వసంత్ కుమార్ ( ఉంగుటూరు ) ః అధ్యక్షా, హౌస్‌లో మూడ్ చూస్తుంటే.. చాలా డివైడెడ్ మైండ్స్ కనపడుతున్నాయి. ఒక ప్రక్క ప్రతిపక్ష పార్టీ సభ్యులు వాయిదా తీర్మానం మీద చర్చకు అనుమతించాలని, మరొక ప్రక్క అధికార పక్ష సభ్యులు సభా సమయం వృథా అవుతుందని కచ్చితంగా క్వశ్చన్ అవర్ టేకప్ చేయాలని కోరుతున్నారు కాబట్టి, దయచేసి ఒక నిర్ణయం తీసుకొని, అవసరమైతే

ఓటింగ్గైనా పెట్టండి. ఓటింగ్ పెట్టి మెజార్టీ సభ్యుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని సభను కొనసాగించాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ పి. యాదగిరి, పోట్ల నాగేశ్వరరావు, మల్లుల లక్ష్మీనారాయణ, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితరులు ముడుపుల తీసుకున్న మంత్రులు వెంటనే రాజీనామా చేయాలంటూ, ఏసీబీ రిపోర్ట్ను బయట పెట్టాలంటూ నినాదాలు కొనసాగించసాగారు.)

MR.CHAIRMAN: This is not Assembly. దయచేసి అందరూ కూర్చోండి. యాదగిరి గారు, కూర్చోండి. If the House is in order then I can take up Question Hour. The House is not in order.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః ఏమిటి సార్ ఇది? క్వశ్చన్ అవర్ జరగాలి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, అవినీతి గురించి మాట్లాడే హక్కు వారికి లేదు. రూ.600కోట్లు తిన్నారు.

(సభ్యులు శ్రీ జల్లి విల్సన్ తాము ఇచ్చిన వాయిదా తీర్మానం సబ్జెక్ట్ వేరు కాబట్టి చర్చకు అనుమతించాలంటూ కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ ః హౌస్ ఆర్డర్లో ఉంటే క్వశ్చన్ అవర్ మొదలు పెడదాం. The House is not in order, దయచేసి అందరూ కూర్చోండి.

(ఎల్ఓపి గారికి మైక్ ఇవ్వాలంటూ తెలుగుదేశం సభ్యులు శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, శ్రీ పి. యాదగిరి తదితరులు కోరసాగారు)

MR. CHAIRMAN: No mike to anybody. Please, take your seats.

---Interruptions---

Now the House is adjourned for 30 minutes.

(The House then adjourned at 10.10 a.m. for 30 minutes)

ఉ. 12.00

(THE HOUSE REASSEMBLED AT 12:01 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR.CHAIRMAN: All the questions are postponed, i.e., L.C.Q. No's. 5989, 6088, 5863, 6069, 6047, 6003, 6124, 6180, 5886 & 6179 are postponed.

MR. CHAIRMAN: Now Item No. II of the Agenda, Paper Laid is deemed to have been laid on the table of the House.

**PAPERS LAID**

Sri S. Vijaya Rama Raju, Minister for Forests, Environment to lay on the Table.

A copy in each of the Annual Report of the Andhra Pradesh Pollution Control Board for the years 2008-2009 and 2009-2010, as required under Section 39 (2) of Water (Prevention & Control of Pollution) Act, 1974.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, పిటిషన్ యిచ్చాము. నాకు మాట్లాడే అవకాశం యివ్వండి. (మైకు లేకుండా)

మిస్టర్ ఛైర్మన్ : పిటీషన్ గురించి ముందుగా సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మగారూ మాట్లాడండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని ఎక్స్ సర్వీసుమెన్ సంఘం వారు ఒక స్థలం ఏర్పాటు చేసుకుని ఆ స్థలంలో ఎమ్.పి.లాడ్స్ ద్వారా ఒక బిల్డింగ్ కట్టుకున్నాక జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమని చెప్పి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. దయచేసి ఈ విషయంలో తమరు జోక్యం చేసుకుని వారి ఆఫీసు స్థలాన్ని వారికి తిరిగి ఇప్పించవలసినదిగా కోరుతూ వారు ఒక పిటిషన్‌ను యివ్వగా, దానిని మీకు సమర్పిస్తున్నాను.

( పిటీషన్ అందజేశారు )

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ఈ రాష్ట్ర విద్యుత్ శాఖకు సంబంధించిన నాలుగు విభాగాలలో సుమారు 600 మంది లోడింగ్ మరియు అన్‌లోడింగ్ హమాలీ వర్కర్స్ 30 సంవత్సరాలుగా పనిచేసున్నారు. కాని వారిని ఇంతవరకూ రెగ్యులరైజ్ చేయలేదు. ఆ వర్కర్స్ లోడింగ్ మరియు అన్‌లోడింగ్ చేసే సందర్భాలలో ప్రమాదాలకు గురి అవుతూ కాళ్లు, చేతులు కోల్పోతున్న సందర్భాలు, ఒకరిద్దరు వర్కర్స్ చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. వారికి, వారి కుటుంబాలకు ఇంతవరకూ ఏ విధమైన ప్రభుత్వ సహాయ సహకారాలు అందలేదు. "30 సంవత్సరాలుగా హమాలీ వర్కర్స్‌గా ఇదే శాఖను నమ్ముకుని పనిచేస్తున్నాము, మమ్మల్ని దయచేసి ప్రభుత్వ ఉద్యోగులలగా రెగ్యులరైజ్ చేసి, ప్రభుత్వపరమైన సౌకర్యాలన్నీ కల్పించవలసినదని " వారు కోరుతున్నారు. ఇది చాలా

న్యాయమైనటువంటి సమస్య. ఈ మధ్యనే మేము పాదయాత్ర చేస్తున్న సందర్భంలో వారు మా దగ్గరకి వచ్చి వారి సమస్య పరిష్కారానికై ఒక వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. దీనిని నేను పిటిషన్ కమిటీకి తమ ద్వారా తమకు సమర్పిస్తున్నాను. దయచేసి ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు చుక్కా రామయ్యగారూ, స్పెషల్ మెన్షన్.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సభ్యులు శ్రీ చుక్కా రామయ్యగారు స్పెషల్ మెన్షన్ రేపు చేస్తానన్నారు.

MR. CHAIRMAN: Now Item No. IV of the Agenda.

**”Non-Official Resolution”**

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని ప్రైమరీ, సెకండరీ స్థాయి వైద్యశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి తగిన సంఖ్యలో వైద్యులను, సిబ్బందిని నియమించి, ఆరోగ్యశ్రీ జాబితానుంచి తొలగించిన వ్యాధులను తిరిగి ఆ జాబితాలో చేర్చి, ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించుతున్నది.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, ఈ విషయంలో ఏదైనా చెబుతారా?

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, సభ్యులు శ్రీ జల్లి విల్సన్ ప్రవేశపెట్టిన తీర్మానంలో కొంత కన్ఫ్యూజన్ ఉంది.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, తీర్మానంకోసం సమాయాన్ని కేటాయించిన తరువాత, దానిపై చర్చ జరిగిన పిమ్మట మంత్రిగారు సమాధానం చెబుతారు. (మైకు లేకుండా)

MR. CHAIRMAN: Later on, we will go for discussion on this issue.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థల్లు ) ః సర్, మొన్న బి.ఏ.సీ. మీటింగ్‌లో, లాండ్ అలాట్‌మెంట్ విషయం గురించి మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. జాయింట్ లెజిస్లేటివ్ కమిటీని ఏర్పాటు చేయాలని అక్కడ సభలో డిమాండ్ చేశాము. అసెంబ్లీలో హౌజ్ కమిటీ వేయడానికి నిర్ణయించడమైనదని అనౌన్స్‌మెంట్ చేశారు. దానిని తమ సమక్షంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. ఇక్కడ జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రులు కూడా మాకు హామీ ఇచ్చారు. మేము కూడా చాలా కాలంగా లాండ్ ఇష్యూస్ మీద పోరాటం చేశాము. కాబట్టి అసెంబ్లీ కమిటీని జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ క్రింద కన్వర్ట్ చేయమని మేము రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఈ విషయంలో ఏ విధమైన చర్య తీసుకున్నారో తెలియడం లేదు. వారు ఆమోదించినట్లుగా వార్తాపత్రికలలో వస్తున్నాయి. దాని గురించి ఏదైనా సమాచారం తమరి దగ్గర ఉన్నదా?

MR. CHAIRMAN: (Addressing the Leader of the Opposition) I remember this issue. We also had a discussion in Business Advisory Committee and you were also present. The Chief Minister was also present and in the meeting, the Chief Minister was kind enough to concede for formation of Joint House Committee. Yesterday, I received a letter from the Hon'ble Speaker informing that, the Legislative Assembly had adopted a Motion for Joint House Committee, to go into the irregularities committed in allotment of the excess land. We have to adopt the Motion concurrently. I think tomorrow this issue will come-up before the House, else I will direct the Office to post it for tomorrow.

SRI DADI VEERABHADRA RAO: thank you Sir. సార్, ఇంకొక విషయం ఏమిటంటే, లీడర్ ఆఫ్ ది హౌజ్ ఇప్పుడు ఎవరున్నారో మాకు క్లారిటీ కావాలి. ఎందుచేతనంటే, గతంలో ముఖ్యమంత్రిగారు ఉండేవారు. ఇక్కడ శాసన మండలి నుంచి ఎన్నికైనటువంటి సభ్యులు మంత్రిగా లేరు కాబట్టి వారు లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా ఉండేవారు. ఇప్పుడు శాసనమండలి నుంచి మంత్రిగా కూడా ఒకరు రావడం జరిగింది. ఇప్పుడు లీడర్ ఆఫ్ ది హౌజ్ అపాయింట్‌మెంట్ ఏమైనా జరిగిందా ? ప్రభుత్వం ఈ విషయంలో సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి, ఆ తరువాత సమాధానం చెబుతాను.

శ్రీ పొగాకు యాదగిరి ః అధ్యక్షా, ఏసిబి రిపోర్టును సభలో ఎప్పుడు సబ్మిట్ చేస్తున్నారు?

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ యాదగిరిగారూ, మీరు ఉన్నట్లుండి సభలో పిడుగు వేస్తారు... ఇంతవరకూ సభ బాగా జరిగింది.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ ః ముందు గవర్నరు గారి ప్రసంగం పై చర్చ జరగనివ్వండి.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, రేపు సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత గవర్నరుగారి ప్రసంగంపై చర్చను కొనసాగించవచ్చు. సభ్యులెవరూ నష్టపోకుండా మూడురోజుల సమయం తీసుకున్నా సరే సభ్యులందరికీ గవర్నరు గారి ప్రసంగంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన తరువాత బడ్జెట్‌పై సభలో చర్చను ప్రారంభించవచ్చు. తమరు గతంలో కూడా అదే విధంగా పర్మిషన్ యిచ్చారు కాబట్టి ఆ సిస్టమ్‌నే కొనసాగించమని కోరుతున్నాను.

12.10pm

ఒక సర్పంచ్ ఆ పంచాయతీలో ఏ విధమైన కాంట్రాక్టులు గానీ, బెనిఫిట్‌లు గానీ తీసుకోకూడదు. అలా చేస్తే డిస్ క్వాలిఫై అవుతారు. అలాగే మండల ప్రెసిడెంట్ కూడా ఆ మండలంలో ఏ విధమైన లబ్ధిదారుడు కాకూడదు. అదే విధంగా ఒక మున్సిపల్ కౌన్సిలర్ కూడా ఆ మున్సిపాలిటీలో ఏ విధమైన లబ్ధిదారుడు అయి ఉండకూడదు. అలాంటిది ఒక ఎక్సైజ్ మినిస్టర్ తన కుమారుని పేరుతో బీరు లైసెన్స్‌లను రాష్ట్ర వ్యాప్తంగా డిస్ట్రిబ్యూషన్ కోసం తీసుకోవడమనేది అధికార దుర్వినియోగం. అటువంటి మంత్రి రాజీనామా అయినా చేయాలి. లేదా ఆ మంత్రిని బర్తరఫ్ అయినా చేయాలి. మంత్రికి వర్తించవా? మంత్రిగారి కుమారుడు తీసుకున్నటువంటి అగ్రిమెంట్, డీలర్‌షిప్‌ను తమరికి పంపిస్తాను. తమరు కూడా పరిశీలన చేయాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ( గుంటూరు వెస్ట్ ) ః సార్, గత మూడు రోజులుగా అసెంబ్లీలో జరుగుతోంది. మీరు ఏ ఫోరమ్‌లో వచ్చినా డిస్కస్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం వైపు నుండి మూడు రోజుల నుండి కేటగరికల్‌గా చెబుతున్నాము. కానీ వాళ్ళకి డిస్కస్ చేయడానికి భయం. వాళ్ళు డిస్కస్ చేయలేరు. అసెంబ్లీలో గోల చేసి బయటకు వెళ్ళి గొడవ చేయడమనే సిద్ధాంతం తప్ప అసెంబ్లీలో చర్చ చేసే ధైర్యం మాత్రం వాళ్ళకు లేదు. అసెంబ్లీలో చర్చ చేయడానికి ధైర్యం ఉండి, సబ్జెక్టు వాళ్ళ దగ్గర ఉంటే డిస్కస్ చేయమనండి. మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. అసెంబ్లీ గానీ, కౌన్సిల్ గానీ జరగనివ్వరు. గొడవ చేసి పత్రికలకు, మీడియాకు ఎక్కాలి తప్ప వీళ్ళు అసెంబ్లీలో, కౌన్సిల్‌లో చర్చ చేసి మీ దగ్గర ఏదైనా సబ్జెక్టు ఉంటే మాట్లాడండి మేము సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. Taking the advantage of the Leader of the Opposition. పొద్దుగూకు మైకు తీసుకొని ఈ రకంగా అభాండాలు మంత్రి మీద చేయడం కరెక్టు కాదు. మూడు రోజులు నుండి హౌజ్ నడవనివ్వకుండా ఇట్లాగే గొడవ చెయ్యడం కరెక్టు కాదు సార్.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

MR. CHAIRMAN: No discussion on this issue.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, మేము ఎవరి మీద అభాండాలు వేయలేదు. మంత్రిగారు తన కుమారుని పేరుతో తీసుకున్నటువంటి డిస్ట్రిబ్యూషన్ ఆర్డర్ కాపీని తమరి చేతికి ఇచ్చాము. కన్నా లక్ష్మీనారాయణగారికి తెలియదేమో.

MR. CHAIRMAN: I am not allowing anybody.

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి **''ఏసీబీ రిపోర్టు వెంటనే సభలో ప్రవేశ పెట్టాలి. ముడుపులు తీసుకున్న మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి''** అని నినాదాలు ఇచ్చారు).

(ట్రెజరీ బెంచ్ సభ్యులు కూడా తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

MR. CHAIRMAN: Please, take your seats…. Please, take your seats….. I am not giving mike to anybody. House is not in order. Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow the 17th day of February, 2012.

(Then the House adjourned at 12.15 p.m., to meet again at 10.00 a.m., on Friday, the 17th February, 2012.)